*

## కాలక్షేపానికి కథ

### రాజుగారి 'బాంబు'

రాజు వట్టి బద్ధకస్తుడు. అతని బద్ధకం వల్లనే అప్లికేషన్లు లేటు కావడం, ఇంటర్వ్యూ అయిన తర్వాత ఆఫీసుల చుట్టూ తిరగడం వంటి పనులు చేసి అవకాశాలు జారవిడుచుకున్నాడు. అందుకే అందరూ లేజీరాజు అని పిలిచేవారు. కొన్నేళ్ళ తర్వాత హైదరాబాదులో ఒక పెద్ద కంపెనీ ఉద్యోగానికి ఇంటర్వ్యూ వచ్చింది. ఈసారి తప్పక టైమ్‌కే వెళ్ళాలని నిర్ణయించు కున్నాడు. పనులన్నీ త్వరత్వరగా తెముల్చుకున్నా మరో ఐదునిమిషాల్లో బండి బయలుదేరుతుం దని కంగారుపడ్డాడు. ఆటోరిక్షాలో వెళ్ళినా రైలు అందదని భయపడ్డాడు. తళుక్కున మదిలో మెదిలిన ఒకే ఒక ఆలోచనకు తనకు తానే అభినందించుకుని ఆనందంగా రోడ్డుమీది కొచ్చాడు. ఆలస్యం అయినా బండి కదల్లేదు. లోలోపల నవ్వుకొంటూ టికెట్ తీసుకొంటూ వుండగా పోలీసులు వచ్చి 'మిస్టర్ యు ఆర్ అండర్ అరెస్ట్' అనడంతో నోటి మాట రాలే. అయోమయమైన పరిస్థితుల్లో మనస్సు శూన్యమై అచేతనంగా అనుసరించాడు. బేడీలు వేసుకుని.

పబ్లిక్‌బూత్‌నుంచి స్టేషనుకు 'రైల్లో బాంబు ఉందని' బెదిరించే సమయంలో ఆ రిక్షావాడు లఘుశంక తీర్చుకునే నిమిత్తం ఆ ప్రక్కనే ఉండి వినడం, స్టేషనుకు వచ్చాక ఆ వార్త అందరికీ తెలిసి కలవరపాటులో ఉన్నప్పుడు అమాయకంగా ఈ సదరు రాజే ఫోను చేస్తుం డగా విన్నాననడం, అది పోలీసు వినడం, వెంటనే అరెస్టు చేయడం జరిగింది.

—డాక్టర్ గుజ్జర్లమూడి కృపాచారి.

*

అరుణ పృథివేహాన్ని 'పాడె' కి ఎత్తే వరకూ బంధువ,స్నేహితురాళ్ళంతా వుండి ఆమెకి కన్నీటితో వీడ్కోలు చెప్పారు.

ఆ తరువాత బరువెక్కిన హృదయాలతో కాలేజికి వచ్చారు.

ఆరోజు కాలేజి ప్రిన్సిపాల్ "అసెంబ్లీ" ఏర్పాటు చేసి అరుణ మరణానికి సంతాపసూచకంగా సెలవు ప్రకటించాడు.

"ఈ కాలేజిలో చదువుకునే ప్రతి విద్యార్థి సత్ ప్రవర్తన కలిగి వుండాలని, ఉన్నత విద్యావంతులై గొప్ప పదవులు అలంకరించి కాలేజికి పేరు తేవాలని, "ప్రేమ" అన్న పదం చాలా పవిత్రమైనదని, యువతీ యువకులు తుచ్ఛమైన శారీరక వాంఛలకు బానిసలై, ప్రేమ పేరుతో విచ్చలవిడిగా ప్రవర్తించరాదని, ముఖ్యంగా మగపిల్లలు సహ విద్యార్థినులను సోదర ప్రేమతో చూడాలని, ప్రేమ-పెళ్ళి పేరుతో పురుషుడు స్త్రీల జీవితంతో చెలగాటమాడి వారి బ్రతుకుల్ని 'బలి' తీసుకోరాదని

విషాదం ధ్వనించే గొంతులో గంభీరంగా చిన్న ఉపన్యాసం ఇచ్చి సభ చాలించాడు.

అంత వెంటనే నిముషంసేపు "అరుణకి ఆత్మశాంతి కోరుతూ మౌనంతో శ్రద్ధాంజలి చెయ్యాలని, ఆదేశించాడు.

ప్రిన్సిపాల్‌కి కూడా సురేష్ పై అనుమానం వుంది.

ఒకసారి కాలేజి గ్రంథాలయంలో; మరొకసారి లాబొరేటరీలో వాళ్ళిద్దర్ని చాలా సన్నిహితంగా కళ్ళారా చూడటం జరిగింది.

ఆ తరువాత అరుణని పర్సనల్‌గా ఆఫీసురూమ్‌కి పిలిచి చిన్న వార్నింగ్ కూడా ఇచ్చాడు. ఇంకొకసారి అలాంటి దృశ్యం తన కంట పడితే ఆమె పేరెంట్సుకి రిపోర్టు చేసి, కాలేజి నుంచి 'డిబార్' చేస్తానని కూడా బెదిరించాడు. ఈ విషయం మూడవ కంటికి తెలియదు. అరుణ ఎవ్వరికీ చెప్పుకోలేదు.

కాని ఆమె తన హితోపదేశాన్ని పెడ చెవిని పెట్టిందన్న విషయం మాత్రం ఆమె మరణం తరువాత ప్రిన్సిపాల్‌కి తెల్సింది.

ఆ క్షణం ఎంతో బాధ పడ్డాడు.

చెపితే అర్థం చేసుకునే వయసు ఆమెది. అయినా ఆమె వినలేదు అంటే ఏమనుకోవాలి? ఈ కాలం పిల్లలే ఇంత. క్షణికావేశమే తప్ప పెద్దవాళ్ల మాట అంటే అస్సలు లక్ష్యం లేదు." అని నిట్టూర్చాడు.

గతంలో సురేష్ పై ఎన్నో కంప్లైంట్స్ వచ్చాయి. గత ఆరు సంవత్సరాలుగ అతడు ఆ కాలేజికి మహారాజ పోషకుడు. తాతగారు ట్రస్టీ. కాగా సురేష్ కుటుంబం రాజకీయంగా పలుకు బడి పదవులు గల కుటుంబం. బాగా ఆస్థి పరులు. డబ్బుకి 'న్యాయం' పలికే రోజులివి!

"మొక్క" మున్న నాళ్ళనే ఆపదలో ఇరుక్కుంటున్నాడు దేముడు.

నేటి ప్రపంచ స్వరూపం, సంఘ స్వరూపం పూర్తిగా మారిపోయింది.

ఈ రోజు ఎను నీతి, న్యాయం అంటూ ముక్కుకి సూటిగా వెళ్ళి, దోషిని వేలెత్తి చూపితే, రేపొద్దుటికి ఎనకి భూమిపై నూకలు

